క్లుప్తంగా

మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు 'వలిరెడ్డి'


వలిరెడ్డి శ్రీనివాస నాయుడు.

చీపురుపల్లి: అకాల వర్షాలకు తడిసిన, రంగు మారి, మొలకెత్తిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ఖరీఫ్ వరి పంట చేతికందిన సమయంలో తుఫాన్ రావడంతో జిల్లా వ్యాప్తంగా పంట దెబ్బతిందన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి చేను పూర్తిగా తడిసిపోయి, ధాన్యం మొలకెత్తి రంగు మారుతోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ప్రభుత్వం నిబంధనలను సడలించి రైతులను ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇంతవరకు ఇవ్వలేదని, సకాలంలో ఎరువులు కూడా అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. రైతులు కష్టాలుపడుతున్నా ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు అయినా పరిహారం అందించాలని కోరారు.

వైద్యఖర్చులకు సహాయం


బాధిత బాలిక తల్లికి నగదు అందజేస్తున్న అయ్యరక సంఘ సభ్యులు

కొత్తవలస: మండల కేంద్రానికి చెందిన తొమ్మిదేళ్ల బాలిక కర్రి జాన్వీ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడు తోంది. మండల అయ్యరక యువజన సేవసంఘం సభ్యులు బాలిక వైద్యఖర్చుల నిమిత్తం బాలిక తల్లి లక్ష్మికి బుధవారం రూ.10వేలు అందజేశారు.

ఏపీఎన్‌జీఓ కొత్తవలస అధ్యక్షుడిగా ప్రసాదరావు


ప్రసాదరావును సత్కరిస్తున్న ఏపీఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణ ,తదితరులు

కొత్తవలస: ఏపీఎన్‌జీఓ కొత్తవలస తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా జె.వి.ప్రసాదరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్‌జీ ఓ భవనంలో తాలూ కా గౌరవ అధ్యక్షుడు రామలక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఎన్నికలో సభ్యులు ఏకగ్రీవంగా జె. వి.ప్రసాదరావును ఎన్నుకున్నారు.అతిథిగా హాజరైన ఏపీఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డేగల వెంకటరమణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లను తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విధుల నుంచి తొలగించడం బాధాకరమన్నారు. వారిని వెంటనే విధుల్లోకి తీసు కోవాలని, బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఐఆర్ ప్రకటించాలని కోరారు. సంఘం బలోపేతానికి ఉద్యోగులు ఐకమ త్యంతో పని చేయాలని సూచించారు. అనంతరం ప్రసాదరావును సన్మానించారు. సంఘం జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు, సభ్యులు రమణమ్మ, సూరిదేముడు, రమణ, కళావతి, స్వర్ణ, భాగ్యలక్ష్మి, సత్యారావు, సూర్యారావు, కృష్ణం నాయుడు, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి


మాట్లాడుతున్న వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరావు

వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో వెలమ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న వెలమ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదువుల్లో కూటమి ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వెలమలను బీసీ-డి నుంచి బీసీ- ఏ జాబితాలోకి మార్చాలని కోరారు. వెలమ రైతులకు రాయితీతో రుణాలు మంజూరు చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రెపాటి బుచ్చిఅప్పారావు పేరును యథావిధిగా కొనసాగించాలని, వెలమ సంక్షేమ సంఘానికి విశాఖపట్నంలో అయిదు ఎకరాల స్థలం కేటాయించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అమరావతితోపాటు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు. చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రాము నాయుడు, వెలమ సంఘం నాయకులు నిరుజోగి బంగారునాయుడు, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, రావాడ నాయుడు, నచ్చిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం


గంట్యాడ: రామవరంలో ఎంపీపీ హైమావతి దంపతులకు క్రిస్మస్ కానుక అందజేస్తున్న సిరిసహస్ర


గజపతినగరం: గజపతినగరంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


గజపతినగరం: కెంగువ చర్చిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ జేమ్స్ రాజు


గుర్ల: కెల్లలో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఏసు క్రీస్తు బోధనలు, చూపిన మార్గం మానవాళికి అనుసరణీయమని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, పాస్టర్లు అన్నారు. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజ కవర్గాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలను రెండు రోజుల ముందుగానే విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రీస్తు జనన వృత్తాంతం తెలిపేలా చర్చిల వద్ద పశువుల పాకల సెట్‌లను వేసి అందంగా ముస్తాబు చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే క్రైస్తవులు చర్చిలకు తరలివెళ్లి ప్రార్థనలు చేశారు. ఏసు క్రీస్తు బోధనలను, సందేశాన్ని క్రైస్తవ మతపెద్దలు వివరించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. పలు చర్చిల్లో ఏసు జన్మ వృత్తాంతంపై చిన్నారులు ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలుగ్రామాల్లో పేదలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానాలు నిర్వహించారు. గంట్యాడ మండలంలోని రామవరం గ్రామంలో ఎంపీపీ పీరుబండి హైమావతి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్ దంపతుల నివాసంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరై కేక్ కట్ చేశారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర హాజరై ఎంపీపీ దంపతులకు క్రిస్మస్ కానుక అందజేశారు.

-సాక్షి నెట్‌వర్క్


గంట్యాడ: రామవరంలో ఎంపీపీ హైమావతి నివాసంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య


చీపురుపల్లి: చీపురుపల్లి ఆంధ్రాబాప్టిస్ట్ చర్చిలో ఏసు సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్


చీపురుపల్లి: చీపురుపల్లి ఆంధ్రాబాపిసట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


వేపాడ: వేపాడ ఆర్‌సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన పశువుల పాక వద్ద పాస్టర్ బాలరాజు, తదితరులు


కొత్తవలస: మంగళపాలెం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చర్చి, పశువుల పాక సెట్


గజపతినగరం: పురిటిపెంటలోని పునీత జాన్ నయోమి చర్చిలో ఏర్పాటు చేసిన పశువుల పాక సెట్


గజపతినగరం: గజపతినగరంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నృత్యం చేస్తున్న పిల్లలు


దత్తిరాజేరు: పెదమానాపురం ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు


మెరకముడిదాం:గర్భాం చర్చిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న క్రైస్తవ మత పెద్దలు


దత్తిరాజేరు: షికారుగంజి హెవెన్ చర్చిలో వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు


వేపాడ: వేపాడ-వల్లంపూడి జంట గ్రామాల్లో పుర ప్రదక్షణ చేస్తున్న క్రైస్తవులు

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడికి పితృవియోగం


ఇప్పిలి సత్యం(ఫైల్)

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం తండ్రి, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ మామ, రామలింగాపురం సర్పంచ్ నారాయణమ్మ భర్త సత్యం(94) కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. ఆస్పత్రి నుంచి ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామం రామలింగాపురం తీసుకొచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదా, గుర్ల మండలాల ఎంపీపీలు,జెడ్పీటీసీలు,వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సత్యం భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇప్పిలి అనంతాన్ని పరామర్శించారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి ఉత్సవాలు


శృంగవరపుకోట: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


గజపతినగరం: గజపతినగరంలో వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏడుకొండలు, తదితరులు

శృంగవరపుకోట: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాలను స్థానిక విజన్ టెక్నాలజీ కార్యాలయంలో బీజేపీ నాయకుడు డి.సూర్యారావు నేతృత్వంలో బుధవారం ఘనం గా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. సూర్యారావు మాట్లాడుతూ వాజ్‌పేయి రాజకీయ దురంధరుడని, రాజనీతిజ్ఞుడని, భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. బీజేపీ నాయకులు కె.ఎల్. రామకోటి,చిరంజీవి, దాశరథి, ఎం.శ్రీను, జగన్నాథం, అప్పారావు,మోహన్ పాల్గొన్నారు.

గజపతినగరంలో..

గజపతినగరం: మాజీ ప్రధాన మంత్రి, అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతిని మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏడుకొండలు నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడు తూ ప్రధానిగా వాజ్‌పేయి దేశానికి ఎనలేని సేవలందించారని, రాజకీయాల్లో అత్యున్నత విలువలను నెలకొల్పిన ఆదర్శ నాయకుడని కొనియాడారు.

ఆదిలోనే నిరాశ

- వర్షాలకు ప్రారంభంలోనే దెబ్బతింటున్న రబీ మొక్కజొన్న పంట
- పంటపై ఆశలు ఆవిరి
- గజపతినగరం సబ్‌డివిజన్ పరిధిలో 745 ఎకరాల్లో పంట వేసిన రైతులు
- గతేడాది రబీలో 3,658 ఎకరాల్లో సాగు
- వర్షాల కారణంగా వరిపొలాల్లో పంట వేయలేకపోయిన పలువురు రైతులు

గజపతినగరం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిధిలో 2024 రబీ మొక్కజొన్న సాగు వివరాలు

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
గజపతినగరం	525
బొండపల్లి	30
దత్తిరాజేరు	170
మెంటాడ	20


గజపతినగరం మండలం పాతశ్రీరంగరాజపురంలో మొక్కజొన్న సాగు


గజపతినగరం మండలం లోగిశ వద్ద విత్తనాలు వేసిన తర్వాత పొలంలో చేరిన వరద నీరు

గజపతినగరం: రబీ సీజన్‌కు సంబంధించి మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఆదిలోనే హంస పాదు ఎదురైంది. ఫెంగల్ తుఫాన్ వల్ల రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు తోడు అల్పపీడనం ప్రభా వంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు మొక్కజొన్న పంటకు చేటుచేశాయి. గజపతినగరం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో రబీ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఈఏడాది నిరాశే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కార ణంగా పొలాల్లో నీరు నిలిచిపోయి ఇవకపట్టడంతో మొక్కలు చనిపోతున్నాయి. మొక్కల్లో పెరుగుదల మందగిస్తోంది. గజపతినగరం వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలోని పాతశ్రీరంగరాజపురం, కొత్తశ్రీరంగరాజపురం,లోగిశ, ఎం.గుమడాం, సీతారామపురం, పిడిశీల,కాలంరాజుపేట ,దత్తిరాజేరు మండలంలోని గడసాం, ఎం.లింగాలవ లస, పోరలి, దాసుపేట, మెంటాడ మం డలంలోని జక్కువ, పెదమేడపల్లి, బడే వలస,కుంటినవలస,పోరాం, బొండపల్లి మండలంలో ముద్దూరు, దేవుపల్లి, నెలివాడ,గరుడబిల్లి తదితర గ్రామాల్లో 745 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంట వేశారు. ఈనెల ప్రారంభంలో ఫెంగల్ తుఫాన్ వల్ల కురిసిన వర్షాలు, తాజాగా కురుస్తున్న వర్షాల వల్ల మరికొంత మంది రైతులు పంట వేయలేకపోయారు. గతేడాది రబీ సీజన్‌లో గజపతినగరం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో 3,658 ఎకరాల్లో మొక్కజొన్న వేశారు. ఈఏడాది ఆదిలోనే వర్షాలు కురవడం వల్ల మొక్కజొన్న సాగు చేయాలనుకునే రైతులు వెనుకంజ వేస్తున్నారు. వర్షాలకు రెండు మూడురోజులు ముందు విత్తనాలు వేసిన చోట మొలకలు రాకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

కుళ్లిపోతున్న చేను


బోడందొరవలసలో నీరు నిలిచిపోవడంతో దెబ్బతింటున్న మొక్కజొన్నపంట

మెరకముడిదాం: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు తీవ్రనష్టం వాటిల్లుతోందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకూ 1,231 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంట వేశారు. ఇంకా కొంత మంది రైతులు విత్తనాలు వేయాల్సి ఉంది. అయితే ముందుగా పంట వేసిన చోట తాజాగా కురిసిన వర్షాల వల్ల 56 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖాధికారుల ప్రాథమిక అంచనా వేశారు. పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో ఇవకపట్టి మొక్కలు కుళ్లిపోతున్నాయి. కొందరు రైతులు మొక్కజొన్న విత్తనాలను నాటిన రెండు రోజులకే వర్షం కురువడంతో మొలకెత్తలేదని రైతులు వాపోతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



పదేళ్లుగా రబీసీజన్‌లో మొక్కజొన్న సాగు చేస్తున్నాను. డిసెంబర్‌లో ఎప్పుడూ ఈ స్థాయిలో వర్షాలు కురవలేదు. అకాల వర్షాల వల్ల అన్నిపంటలతో పాటు మొక్క జొన్నకూ నష్టం తప్పడం లేదు. ఈఏడాది మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను.చేను ఏపుగా పెరుగుతున్న సమయంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల మొక్కలు చనిపోతున్నాయి. దిగుబడి మాట పక్కన పెడితే పంట బతుకుతుందన్న గ్యారెంటీ కూడా లేదు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

– పొట్నూరు అప్పారావు, రైతు, కొత్తశ్రీరంగరాజపురం,గజపతినగరం మండలం

అవగాహన కల్పిస్తున్నాం



మొక్కజొన్న పంట సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలి. వర్షాలకు పంట దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చాలా గ్రామాల్లో రైతులకు ఇప్పటికే అవగాహన కల్పించాం. పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకుని వరద నీటిని బయటకు మళ్లించాలి. పంట వేసేందుకు సిద్ధమవుతున్న రైతులు వర్షాలు తెరిపిచ్చే వరకు వాయిదా వేసుకోవాలి.

– మహారాజన్, గజపతినగరం వ్యవసాయశాఖ ఏడీప

ఇంకా వరద ముంపులోనే..


బొండపల్లి: గిట్టుపల్లిలో వరి కుప్పల చుట్టూ వరదనీరు


వేపాడ: గుడివాడ వద్ద పొలంలో నీటిలో నానుతున్న వరి కుప్పలు

బొండపల్లి: అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొలాల్లో వరి చేను, కుప్పలు ఇంకా వరదనీటిలోనే ఉన్నాయి. వారం రోజుల్లో రెండు తుఫాన్‌లు రావడంతో రైతులు వరి కోతలను వాయిదా వేసుకున్నారు. గజపతినగరం సబ్ డివిజన్‌లో 13, 500 హెక్టార్లలో రైతులు ఖరీఫ్ వరి పంటను సాగు చేశారు. కోతలు పూర్తయిన చోట ఇంకా చేను 70 శాతానికి పైగా పొలాల్లోనే ఉంది. మండలంలో 10 శాతం వరకు వరి కోతలు చేయాల్సి ఉంది. పంట పూర్తిగా పండి నేలమట్టమవుతుండడంతో కంకులు రాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్‌కు ముందే వరి కోతలు చేసిన చోట వరి పనలు పొలాల్లోనే ఉన్నా యి. చేను నీట మునగడంతో వందల ఎకరాల్లో ధాన్యం మొలకెత్తుతున్నాయి. అలాగే వరి కుప్పలు వేసిన చోట వాటి చుట్టూ వరదనీరు చేరడంతో ధాన్యం రంగు మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బొండపల్లిలో ముంపునకు గురైన వరి పంటను ఇటీవల పరిశీలించారు. అయితే నష్టపోయిన వారిని ఆదుకుంటామని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నానుతున్న వరి కుప్పలు

వేపాడ: అల్పపీడనం ప్రభావంతో నాలుగురోజుల పాటు కురిసిన వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరి కుప్పలు ఇంకా వరద నీటిలోనే నానుతున్నాయి. ఒక్కరోజు తెరిపిచ్చి మంగళవారం నుంచి మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.